క్లుప్తంగా

రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం గ్రామంలోని ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచలంలో గురువారం తూర్పు రాజగోపురం నిర్మాణానికి ఆలయ వ్యవస్థాపకుడు శివనాగ స్వామి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. సుమారు రూ.1కోటి వ్యయంతో నిర్మించనున్న ఈ రాజగోపురాన్ని రాతితో నిర్మించనున్నారు.రాతి గోపురం నిర్మాణం నేపథ్యంలో ఆలయ వ్యవస్థాపకుడు నవంబర్ 25న కొండ గట్టు నుండి సైకిల్‌యాత్ర చేపట్టి బిక్షాటన చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

దామోదర్‌రెడ్డి మృతి తీరని లోటు

అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం దామోదర్ రెడ్డి చిత్ర పటానికి భిక్షమయ్య, నాయకులు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి కాంగ్రెస్ పార్టీ కి వారు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బట్టా సత్యనారాయణ, తూము వీరరాఘవులు, తెల్లం వీరభద్రం, వంకా సత్యనారాయణ, మట్టా వీరభద్రారెడ్డి, కొమరం చిట్టెమ్మ, ఆవుల రవి, తోట సత్యనారాయణ, గాదె ప్రతాపరెడ్డి, కొండూరు సైదులు, వేముల విజయ్, గాంధీ గొల్లపల్లి నరేష్, హర్ష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. 1925 సెప్టెంబర్ 27వ తేదీన విజయదశమి రోజున ఆర్‌ఎస్‌ఎస్‌ను హెగ్డేవార్ ప్రారంభించారన్నారు. అనాడు హెగ్డేవార్‌తో సహా.. ఎంతో మంది ప్రముఖులు వ్యయ ప్రయాసలకు ఓర్చి సంస్థను ముందుకు నడిపిస్తూ వచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, గంగయ్య, కరుకు ప్రసాద్, గోపి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయాకు సత్కారం



పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ ఆయాను సత్కరిస్తున్న గ్రామస్తులు

చర్ల: మండలంలోని చినమిడిసిలేరు అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పని చేసి పదవీ విరమణ పొందిన కొర్సా నర్సమ్మను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. అంగన్‌వాడీ వ్యవస్థ ప్రారంభం నాటి నుంచి నేటి వరకు చినమిడిసిలేరులోనే ఆయాగా సేవలు అందించిన నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో ప్రస్తుత ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు శుక్రవారం నర్సమ్మను ఘనంగా సత్కరించి అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సోడి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మిడియం శోభారాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామల సీత, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, ఉద్యోగులు శ్యామల లక్ష్మణ్, మిడియం సారయ్య, రామకృష్ణ, కాంతారావు, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, దేవీ, లక్ష్మి, గ్రామ యూత్ అధ్యక్షుడు సోడి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నగదు, సైకిల్ అందజేస్తున్న సంస్థ బాధ్యులు

మణుగూరురూరల్: మండలంలోని బావికూనవరం గ్రామానికి వనచర్ల శ్రీనివాస్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా.. మణుగూరు హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు వనీత్, సుధీర్‌లు శుక్రవారం బాధితుడిని పరామర్శించారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా రూ.16వేల నగదును బాధితుడి వైద్యఖర్చుల నిమిత్తం అందజేయడంతో పాటు వారి కుమార్తె స్కూళ్‌కు వెళ్లి వచ్చేందుకు సైకిల్‌ను వితరణగా అందించారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, భరత్, శ్రీనివాస్, కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా 'విజయదశమి'

విజయదశమి పర్వదినాన్ని ప్రజలు గురువారం వేడుకగా జరుపుకున్నారు. కొత్త దుస్తులు ధరించి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయత్రం వేళ శాస్త్రోక్తంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, రావణాసుర వధను వీక్షించారు. పోలీస్ స్టేషన్లలో ఆయుధ పూజ నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు సాగిన శరన్నవరాత్రి ఉత్సవాలు విజయదశమి రోజుతో ముగియడంతో అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మండపాల్లో కొలువైయున్న అమ్మవారి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు ర్యాలీలు, మేళతాళాలతో నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో మణుగూరు భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన సంబురాలు అంబురాన్నంటాయి. – సాక్షి నెట్‌వర్క్



దుమ్ముగూడెం: పర్ణశాలలో శమీ పూజ నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు



ములకలపల్లిలో రావణాసుర వధ..



దమ్మపేట: ముష్టిబండలో మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణ



భద్రాచలంఅర్బన్: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహిస్తున్న ఏఎస్పీ, సీఐ తదితరులు





మణుగూరుటౌన్: భద్రాద్రి స్టేడియంలో రామ్‌లీలా కార్యక్రమం, వీక్షిస్తున్న అధికారులు



కరకగూడెం: మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



అశ్వారావుపేటరూరల్: ఆయుధ పూజ చేస్తున్న సీఐ, ఎస్సైలు



చంద్రుగొండ: శమీ పూజలో పాల్గొన్న భక్తులు



మణుగూరు టౌన్: భద్రాద్రి స్టేడియంలో అలరించిన నృత్య ప్రదర్శన



అశ్వాపురం: మల్లెలమడుగులో దసరా వేడుకలు

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

అశ్వారావుపేటరూరల్: స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ఎన్నికల్లో పార్టీ సత్తాచాటాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని వినాయకపురం వద్దగ చిలకలగండీ ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్మాణం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, కలిసి పని చేయాలని కోరారు. సొసైటీ చైర్మన్లు చిన్నంశెట్టి సత్యనారాయణ, నిర్మల పుల్లారావు, ఆలయ చైర్మన్ నరాల శ్రీను, పార్టీ నాయకులు తుమ్మా రాంబాబు, ఆకుల శ్రీను, ఎస్‌కె.బాబా, నల్లపు నరసింహారావు, పి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

దమ్మపేట: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం ఫలితాలు సాధించి, కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి, స్థానిక సంస్థల ఎన్నికల్లో తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవ రావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

దుమ్ముగూడెం: స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం గంగోలు గ్రామంలోని వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో సీనియర్ నాయకుడు మడకం ముత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ తరపున నిలబడిన ప్రజాప్రతినిధులను కార్యకర్తలు అత్యధికంగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు, సొసైటీ చైర్మన్ ఎల్లారెడ్డి, సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, కాకా వెంకటేశ్వర్లు, అన్యం శ్రీనివాసరెడ్డి దితరులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటరూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

బీజేపీ ఆధ్వర్యంలో..

ములకలపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు అనుమల శ్రీనివాస రావు అన్నారు. ములకలపల్లిలో మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్ నాయక్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ మండల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కార్యకర్తలు సమష్టిగా పనిచేసి, అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. పూనెం నవీన్ కుమార్, అత్యం మణికంఠ సాయి. ఊకంటి మధుసూధన్, సొసైటీ డైరెక్టర్ చీకటి ప్రకాశరావు, అచ్చున రంగారావు, జుబ్బూరి రాము తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

మణుగూరురూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు పోటు రంగారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో జరిగిన టీడీపీ పినపాక నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైనన్నీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నాయకులు కనకమేడల హరిప్రసాద్, నారాయణదొర, భద్రయ్య, ప్రకాష్, జగదీశ్వరరావు, కమలాకర్, వెంకటేశ్వర్లు, నాగభూషణం, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, పూర్ణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అశ్వాపురం: అశ్వాపురం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో 2001–02 సంవత్సరంలో పదో తరగతి వరకు విద్యనభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు దసరా పండుగ సందర్భంగా శుక్రవారం 23 ఏళ్ల తరువాత ఒకే చోటుకు చేరారు. అందరూ ఒక చోట కలుసుకుని ఆ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని తమ కష్ట సుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులను నేర్పిన గురువులను గుర్తు చేసుకుంటూ అమరులైన గురువులకు తన తోటి చదువుకున్న విద్యార్థులకు నివాళులర్పించారు. ప్రతి సంవత్సరం కలుసుకుని భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాలపై చర్చించుకుందామని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మంచి కంటి నగర్ వద్ద ఉన్న ఆరీఫారోష్ని వృద్ధాశ్రమము నకు స్నేహితులు అందరూ కలిసి బియ్యం నగదు వితరణగా అందజేశారు. ఆరీఫా, శెట్టిపల్లి అలివేలు, గరికపాటి నాగరాజకుమారి, కందుల లక్ష్మి, వేమిరెడ్డి రాజ్యలక్ష్మి, కంసాని స్రవంతి, కండిక స్వరూప, గుడవర్తి సుజాత, ఏనుగు శిరీష, శైలజ, కృష్ణవేణి, సజిత, రమణ, రమాదేవి, రజిని, విజయ కుమారి, శ్యామల అరుణ, నాగమణి పాల్గొన్నారు.



వృద్ధాశ్రమానికి బియ్యం నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ములకలపల్లి: ములకలపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కలిశారు. మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ సారథ్యంలో నారాయణపురంలోని స్వగృహంలో మంత్రి పొంగులేటిని కలిసి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు, మాజీ సర్పంచ్ కారం సుధీర్. తన్నీరు నాగయ్య, సురభి రాజేశ్, సుమిత్, మహేష్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

కరకగూడెం: 33/11 కేవీ కరకగూడెం ఉపకేంద్రంలో జరుగుతున్న మరమ్మతు పనుల కారణంగా నేడు (శనివారం) ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మండలవ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని మండల ఇన్‌చార్జ్ ఏఈ రాజశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పనుల దృష్ట్యా వినియోగదారులు ఈ సమయంలో సహకరించాలని ఆయన కోరారు.

మహిళలకు చీరలు పంపిణీ



కొండరెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరావు, తదితరులు

అశ్వారావుపేటరూరల్: దసరా పండుగ సందర్భంగా కొండరెడ్ల మహిళలకు శుక్రవారం చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని రెడ్డిగూడెం, సుద్దగోతులగూడెం గ్రామాలకు చెందిన 80 మంది మహిళలకు వినాయకపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలకు పంపిణీ చేశారు.

ప్రతి ఏటా దసరా పండుగకు మహిళలకు చీరెలు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైట ధర్మారావు, ఉమ్మల కలెక్టర్‌రెడ్డి, యాట్ల మహేశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

నిలువనీడ కరువైంది..

- నిర్మాణానికి నోచుకోని బస్టాండ్‌లు
- రోడ్డుపైనే బస్సుల నైట్ హాల్ట్..
- ఇక్కట్లు ఎదుర్కొంటున్న ప్రయాణికులు

గుండాల: మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పలుమార్లు మండలంలో పర్యటిస్తూనే ఉన్నారు. కానీ ఏనాటి నుంచో బస్టాండ్‌కు నోచుకోని గుండాల, ఆళ్లపల్లి మండలాలపై దృష్టి సారించడం లేదు. కనీసం కూర్చునేందుకు నిలువ నీడ లేదని ప్రయాణికులు మొరపెట్టుకుంటున్నా స్పందించే నాథుడే కరువయ్యారు.

రోడ్లపైనే ప్రయాణికులు, బస్సులు

గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో చెరో 50 గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రం నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. మణుగూరు, ఇల్లెందు, హన్మకొండ డిపో సర్వీసులు గుండాలకు నడుస్తున్నాయి. ఆ మూడు డిపోలకు చెందిన బస్సులు గుండాలలో నైట్ హాల్ట్ చేస్తారు. కానీ ఆ బస్సులు నిలుపుకునేందుకు స్థలం లేక రోడ్లపైనే నిలిపివేస్తారు. డ్రైవర్లు, కండక్టర్లు కాలకృత్యాలు తీర్చుకునేందుకు సౌకర్యాలు లేవు. నక్సల్స్ వారోత్సవాలు జరిగే క్రమంలో పోలీస్ స్టేషన్‌లో హాల్ట్ చేస్తారు. అప్పుడప్పుడు పెట్రోల్ బంక్, స్థానిక గ్రామ పంచాయతీల ఆవరణలో నిలపాల్సివస్తుంది. ఆ బస్సులకు భద్రత ఉండడం లేదు. ఇక ప్రయాణికుల బాధలు వర్ణానాతీతం. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు గంటల తరబడి రోడ్లపైనే ఉండాల్సి వస్తోంది. కనీసం కూర్చునేందుకు కూడా వీలు లేదు. దీంతో ఎండలకు, వానలకు,, చలి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎక్కడా పబ్లిక్ టాయ్‌లెట్స్ లేవు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు పడరాని పాట్లు పడుతున్నారు.

రాకపోకలతో రద్దీ

వివిధ అవసరాల నిమిత్తం రోజుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణం సాగిస్తున్నారు. వరంగల్, మణుగూరు, ఇల్లెందు డిపో బస్సుల ద్వారా నిత్యం రద్దీగానే ప్రయాణం కొనసాగుతోంది. ముఖ్యంగా మేడారం వెళ్లాలన్నా గుండాల రోడ్డు కీలకం, అంతేకాకుండా అన్ని పట్టణకేంద్రాలకు కేంద్రంగా ఉంటుంది. అలాంటి ఈ ప్రాంతంలో బస్ షెల్టర్లు, వసతులు లేకపోవడం ప్రయాణికులను కలవరపెడుతోంది. కనీసం రోడ్డు వెంట అక్కడక్కడ గ్రామాల్లో బస్‌స్టాప్‌ల నిర్మాణం చేపట్టినా కొంత ఇబ్బందులు తొలుగేవి. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో రోజురోజుకూ ప్రయాణికుల రద్దీ పెరుగుతూనే ఉంది. దీంతో రోడ్లపైనే పడిగాపులు కాయాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

వినతులు పట్టించుకోవాలని..

గుండాల, ఆళ్లపల్లి మండల కేంద్రాల్లో ఏళ్లతరబడి చెట్ల కొంద, నడిరోడ్డుపై నిలపడాల్సి వస్తోందని ఇప్పటికే పలుమార్లు అధికారులకు, ఎమ్మెల్యేలకు స్థానికులు వివరించారు. బస్టాండ్ సౌకర్యంతో పాటు, మూత్రశాలలు, మంచినీటి వసతులు కల్పించాలని వేడుకున్నారు. వినతులు ఇచ్చారు. అయినా వాటిని పట్టించుకున్నవారు లేరని వారు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల వెంటపడుతున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టి సారించి బస్టాండ్ నిర్మాణాలకు నిధులు వెచ్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయా మండల వాసులు వేడుకుంటున్నారు.



బస్సు కోసం రోడ్డుపైనే ఎదురుచూస్తున్న ప్రయాణికులు

ఘనంగా గాంధీ జయంతి

మహాత్మా గాంధీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మహాత్ముడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీ అనుసరించిన అహింస, సత్యాగ్రహ మార్గాలు ప్రపంచానికే ఆదర్శనీయమని పేర్కొన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, ధర్మం, నిస్వార్థ సేవ వంటి విలువలు నేటి సమాజానికి, యువతరానికి ఎంతో అవసరమని తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



మణుగూరుటౌన్: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాయం



భద్రాచలంఅర్బన్: విద్యుత్ శాఖ కార్యాలయంలో విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అధికారులు



కరకగూడెం: గాంధీ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య, నాయకులు



ములకలపల్లి: మహాత్ముడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అశ్వారావుపేటరూరల్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది



మణుగూరురూరల్: గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాంతారావు



భద్రాచలంఅర్బన్: ఆస్పత్రిలో బాలింతకు పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు



అశ్వాపురం: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు